ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ గురువారం ।11 డిసెంబర్ 2025 । ■ 10 పేజీలు



## ఎన్నికల సిబ్బందికి ఎన్ని ఇంబ్బందులో

■ ఎన్నికల నిర్వహణకు గిరిజన గ్రామాలకు తెప్పపై ప్రయాణం ■ పెంబి మండలంలో ఘటన



# నేడు తొలి విడత సమరం

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి తొలి విడత పోలింగ్ నేడు జరగనుంది. అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మద్దతుదారుల మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను సవాలుగా తీసుకుని తమ పాలనకు జనామోదం పొందాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా తొలి విడత ఎన్ని కలకు రంగం సిద్ధం కాగా, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని మొత్తం 19మండలాల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల నిర్వహణ కోసం పంచాయతీ శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖలతో కూడిన అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కలెక్టర్లు, ఎస్పీలు నిరంతరం సమీక్షించి, బ్యాలెట్ బాక్సులను, సిబ్బందిని గ్రామాలకు తరలించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 1గంట నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలై ఫలితాలు ఈ రోజు వెలువడనున్నాయి. తొలి విడతలో ప్రధాన పార్టీల మద్దతుదారుల్లో ఎవరు ఎక్కువ గెలిస్తే, ఆ ప్రభావం తదుపరి విడత ఎన్నికలపై ఉంటుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొన్నది.

- తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి
- భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు
- మధ్యాహ్నం వరకు ఓటింగ్.. సాయంత్రం కౌంటింగ్
- ఫలితాలు సైతం ఈరోజే విడుదల
- తదుపరి విడతలపై ఫలితాల ప్రభావం ఉంటుందని అభ్యర్థుల్లో ఉత్కంఠ
- ప్రధాన పార్టీల మద్దతుదారుల మధ్య హోరాహోరీ పోరు..
- పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది, సామగ్రి
- పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు
- వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ
- ప్రత్యేక ఆకర్షణగా గ్రీన్ పోలింగ్ కేంద్రాలు
- పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు
- ఎన్నికలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు
- ఉమ్మడి జిల్లా పోలీసుల అధికారులు..

-ప్రభాత సమాచారం, న్యూస్ నెట్‌వర్క్





## ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

- 90శాతం ఓటింగ్ నమోదు లక్ష్యంగా కృషి చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా
- మొదటి విడత ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను సందర్శించి, సిబ్బందికి సూచనలు..

5లో

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

■ మరోకరికి తీవ్ర గాయాలు ■ కారు అదుపు తప్పి బోల్తా పడడంతో దుర్ఘటన
■ ఆదిలాబాద్ జిల్లా తర్నం వద్ద ఘటన ■ పట్టణంలో విషాదఛాయలు





## పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలి



- 936 మంది సిబ్బందితో మొదటి విడత ఎన్నికలకు బందో బస్తు
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎఫ్, 144 సెలక్షన్ అమలు
- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం) ప్రభుత్వం అందించే ఉచిత శిక్షణలను సద్వినియోగపరుచుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా సమీపంలోని ఉర్దూ భవన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత టెట్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మైనార్టీ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో ఉచిత శిక్షణను అందిస్తున్నామని, పట్టణం కేంద్రంలో నిర్వహిస్తున్నందున ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా అభ్యర్థులు టెట్ కోచింగ్ కు రావడం అభినందనీయమని, ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి రావని, కానీ శిక్షణతో ప్రయివేట్ రంగంలో సైతం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చున్నారు. నిత్యం తరగతులకు హాజరవుతు వచ్చే డీఎస్సీలో అత్యధిక మంది ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఉర్దూ భవన్లో లైబ్రరీ ఏర్పాటుతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు



ముందు ఉర్దూ భవన్ లో ప్రత్యేక నిధులతో చేపట్టిన మరమ్మ త్తులను మైనారిటీ సంక్షేమ అధికారి కలీం కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల





సంక్షేమ అధికారి శ్రీనివాస్, అధికారులు, ట్రైనర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో వినియోగదారులకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని టిజిబి రీజనల్ మేనేజర్ బాలచంద్ర పట్కి కోరారు. బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి శాఖ ప్రారంభించి 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి ఖాతాదారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీతారాం పల్లి శాఖ ఖాతాదారుల మన్ననలను అందుకొంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే ప్రస్తుతం డిపాజిట్లపై అత్యధిక వడ్డీ లభిస్తుందని, ఖాతాదారులు తమ ఆర్థిక నిల్వలను బ్యాంకులో డిపాజిట్ చేసుకొని ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మెప్మా అధికారి నాగరాజు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఖాతాదారులు రామన్న, ధర్మయ్య, కనకయ్య, మల్లేష్, రాజన్న, సంతోష్ కుమార్, బాపురెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం) 13న నిర్వహించనున్న నవోదయ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ పరమేశ్వర్ ఆదేశించారు. బుధవారం నిర్మల్ డిఆర్సిలో జరిగిన చీఫ్ సూపరింటెండ్‌ల పునఃశ్చరణ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయ పరీక్షలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అనుమానాలను తావివ్వకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి ప్రొఫార్మాను ఖచ్చితమైన సమాచారంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రూమ్కు 24 మంది విద్యార్థులను కేటాయించాలని పేర్కొన్నారు. ఈ పరీక్ష ఉదయం 11:30 నుండి పగలు ఒకటి ముప్పై వరకు జరుగునని ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించే ప్రసక్తి లేదన్నారు. పరీక్ష నిర్వహణ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మెడికల్ సిబ్బంది



కూడా అందుబాటులో ఉంటారని వెల్లడించారు. కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ కృష్ణ మాట్లాడుతూ నవోదయ పరీక్షను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నవోదయ పరీక్ష నిర్వహణపై పవర్ ప్రజెంటేషన్ చేశారు. ఈ పునఃశ్చరణ తరగతులకు జిల్లాలోని నవోదయ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు హాజరయ్యారు.

# సైలెన్స్ పీరియడ్‌లో ఎన్నికల ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం) ఇంద్రవెల్లి మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోనీ ధర్మసాగర్ గ్రామంలో బుధవారం సైలెన్స్ పీరియడ్ కొనసాగుతుండగా నిబంధనలకు విరుద్ధంగా హనుమాన్ మందిరం సమీపాన ఆవరణలో కొంత మందితో కలిసి సర్పంచ్ అభ్యర్థి భర్త కనక దుండిరావు ప్రచారం నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచార మేరకు ఎఫ్ఎస్‌టి టీం తనిఖీ చేశారు. ఎఫ్ఎస్‌టి టీం ఫిర్యాదు మేరకు ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సాయన్న తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేయకూడదని, డబ్బులు, మద్యం, బహుమతులు లాంటివి అందించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.






## ఆహార భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం) వ్యాపారస్తులకు, వినియోగదారులకు ఆహార భద్రతపై అవగాహన కల్పించేందుకు త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ సభ్యులకు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష సూచించారు. బుధవారం అసోసియేషన్ సభ్యులు ఆమెను మర్యాదగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్‌కు చెందిన హెూటల్, బేకరి, కిరాణా తదితరుల యజమానులు, వినియోగదారులను చైత్యం చేయాలన్నారు. దీనికి అసోసియేషన్ సభ్యులు స్పందిస్తూ వెంటనే సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షులు దినేష్ మాటోలియా, ప్రధాన కార్యదర్శి కందుల రవీందర్, కోశాధికారి మనోహర్, ఉపాధ్యక్షులు తానాజీ, శ్రీనివాస్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ప్రతాలు అందజేత

మందమర్రి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం) మందమర్రి ఏరియాలోని శాంతిఖని గనిలో పలువురు కార్మికులకు బుధవారం ప్రమోషన్ పత్రాలను అందజేశారు. టైమ్ రేటెడ్ ప్రమోషన్ 2025 సంవత్సరానికి గాను నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులు అయిన ఉద్యోగులకు గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా ప్రమోషన్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గని సంక్షేమ అధికారి రిబికుమార్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి తిరుపతి, ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పోలీసు జాగిలం రూనికి అంతిమ వీడ్కోలు

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం) 2012 బ్యాచ్‌కు సంబంధించిన పోలీసు జాగిలం రూని ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, పోలీసు వ్యవస్థకు దొంగలు, నేరస్తులను పట్టుకోవడంలో సేవలందించి బుధవారం ఉదయం మృతి చెంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంతక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని పోలీసు జాగిలం రూనికి నివాళులర్పించారు. రూని అందించిన సేవలకు జిల్లా ఎస్పీ సెల్యూట్ చేస్తూ తన సేవలకు సరైన గౌరవం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు జాగిలం రూని నేరస్తులను, దొంగలను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించడం జరిగిందని, సర్వీస్‌లో దాదాపు 250 కేసులలో 20 మంది నేరస్తులను పట్టుకోవడంలో తన వంతు పాత్ర పోషించి పోలీసు వ్యవస్థకు సేవలు అందించిందన్నారు. హత్య కేసులలో, దొంగతనాల కేసులలో నేరస్తులను పట్టుకోవడంలో దిట్టగా పేరుగాంచిందన్నారు.



తనిఖీలు నిర్వహించడంలోనూ విశేషమైన సేవలు అందించిందని ఆయన కొనియాడారు. పోలీస్ జాగిలాలకు మంచి సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. 2011 సంవత్సరంలో జన్మించి, 2012 సంవత్సరంలో విధులను ప్రారంభించి, పది సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు ప్రజలకు విశేష సేవలందించిందన్నారు. కార్యక్రమంలో డ్యూటీ ఆఫీసర్ దత్తూరం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది రూని జాగిలం హాంగ్లర్ గంగన్న, తిరుమలేశ్, దినేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- 936 సిబ్బందితో మొదటి విడత ఎన్నికలకు పోలీసు బందోబస్తు
- మొదటి విడతలో ఆరు మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు.
- 38 క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో స్పెషల్ పార్టీ బలగాలు, 10 షాడో పోలింగ్ స్టేషన్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థ
- ఇప్పటివరకు జిల్లాలో 599 వ్యక్తులు బైండోవర్ - 20 ఆయుధాల సేఫ్ డిపాజిట్
బందోబస్తులో పాల్గొననున్న ఫారెస్ట్, టిజిఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది
- పోలింగ్ కేంద్రాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్లస్టర్స్, రూట్ మొబైల్స్‌లతో బందోబస్తు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో భాగంగా 6 మండలాలలో ఎన్నికలు జరగనుండగా అందులో 39 క్లస్టర్లు, 34 రూట్ లతో, 166 గ్రామాల నందు 225 పోలింగ్ లొకేషన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 938 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ స్వయంగా 38 గ్రామాల నందు ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని తెలిపారు. ఈరోజు నుండి పోలింగ్ స్టేషన్లో పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్లకు దారి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొని ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటువంటి వారిని, ఎన్నికలను గొడవలు సృష్టించే వారిని 598 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ బందోబస్తు నందు ఫారెస్ట్, టీజీఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో 128(40 మొదటి విడత) క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమాచార వ్యవస్థ లేనటువంటి 31(10 మొదటి విడత) షాడో ఏరియాలలో ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు ప్రక్రియలో పోలింగ్ స్టేషన్లో, క్లస్టర్లలో, రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ బందోబస్తు నందు ముగ్గురు అదనపు ఎస్పీలు, నలుగురు డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హెూంగార్డ్స్, రిజర్వు సిబ్బంది, సాయుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్‌ఫోన్‌లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. తమ వెంట ఓటర్ ఐడి కార్డులను, గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలన్నారు. వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారాలు ముగిసిన సందర్భంలో బయట వ్యక్తులు గ్రామాలలో ఉండవద్దన్నారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి. విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల ధైర్యం నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చు అదేవిధంగా డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.




## మీ-సేవా నిర్వాహకులు నిబంధనలను పాటించాలి

**వాంకిడి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మీ - సేవా కేంద్రాల నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ అన్నారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలో మీ-సేవా కేంద్రాలన సందర్శించి రికార్డులు. దరఖాస్తులను తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలకు వచ్చే దరఖాస్తుల్లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని. ప్రభుత్వం నిర్దేశించిన సేవా రుసుమును మాత్రమే తీసుకోవాలన్నారు.

## సైలెన్స్ పీరియడ్‌లో ఎన్నికల ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**నార్నూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామంలో రాత్రి సైలెన్స్ పీరియడ్ కొనసాగుతుండగా నిబంధనలకు విరుద్ధంగా తన ఇంటి ఆవరణలో 50 మందితో కలిసి సర్పంచ్ అభ్యర్థి మధుకర్ ప్రచారం నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచార మేరకు ఎఫ్ఎస్‌టి టీం తనిఖీ చేయడం జరిగిందని, ఎఫ్ఎస్‌టి టీం ఫిర్యాదు మేరకు నార్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ అంజమ్మ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బాంబు డిస్పోజల్ టీమ్ తనిఖీలు



**జైనూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
నేడు జిల్లా పరిధిలోని కెరమెరి, వాంకిడి, జైనూర్, లింగాపూర్, సిర్పూర్ (యు) మండలాలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ కేంద్రాలు పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ బాంబు డిస్పోజల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. ఎన్నికల ముందు భద్రతా పరిస్థితిని సమగ్రంగా సమీక్షిస్తూ, పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాపులు, ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, బస్ స్టాండ్లు, మార్కెట్ యార్డులు, గ్రామ ప్రవేశ ద్వారాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాంబు డిస్పోజల్ టీమ్ సిబ్బంది అనుమానాస్పద వస్తువులను గుర్తించే విధానం, భద్రతా ప్రోటోకాలు అత్యవసర స్పందన చర్యలను సమీక్షించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రిజర్వ్ పోలీస్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, రూట్ మొబైల్ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు, ఎటువంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నామని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడరాదని,జిల్లా పోలీసులు ఎన్నికల భద్రతాపై పూర్తి దృష్టి పెట్టినట్టు తెలిపారు.

## మద్యం బాటిళ్ల స్వాధీనం



**బేల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల కోడ్ అమలు సందర్భంగా అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం మండల కేంద్రంలో తనిఖీలు చేస్తుండగా కుద్మేత జంగు, పెందుర్ దేవిదాస్ లు మద్యం బాటిల్ తో పట్టుబడ్డారు. వీరిద్దరూ మద్యం బాటిల్ తరలించగా ఎన్నికల ఫ్లైయింగ్ స్కాడ్ టీమ్ అధికారి సిడం వామన్ పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దాదాపుగా 95 మద్యం సీసాలను పట్టుకున్నామని, దీని విలువ సుమారుగా రూపాయలు 10,450 లు ఉంటుందని పేర్కొన్నారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఎన్నికల సమయంలో ఎవరైనా మద్యం, డబ్బులు తరలిస్తే అలాంటి వారి పైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలో బేల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాజీద్ తదితరులు పాల్గొన్నారు.




## మానవ హక్కుల అవగాహనకై పాఠశాల విద్యార్థులచే ర్యాలీ

**మందమర్రి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పట్టణంలో బుధవారం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా పాఠశాల విద్యార్థులచే మానవ హక్కులపై అవగాహన కలిగించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ మహిళా మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ సర్వీస్ సెక్యూరిటీ భువనేశ్వరి ప్రిన్సిపల్ ఎన్జీవో మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు సమాజంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవించడానికి హక్కులను విధులను ఏర్పాటు చేయడం జరిగిందని మానవ హక్కులను మనమంతా తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని,కుల, మత భేదాలు లేకుండా సమానత్వంగా జీవించడానికి మానవ హక్కుల గురించి విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు విధులను కూడా ఏర్పాటు చేసిందని వాటిని అనుసరిస్తూ రాజ్యాంగబద్ధంగా విధానం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా పాఠశాల విద్యార్థులు మరియు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.









# మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్









**ఖానాపూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, జిల్లా ఎస్పీ జానకి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరూ ప్రశాంతంగా ఉండి, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఓపికగా ఉండాలని అన్నారు. అన్ని ఫారములను తప్పులు లేకుండా పూరిస్తూ, ఓటింగ్ సరళి వివరాలను పంపాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు,ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియలు పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. కౌంటర్ల వారీగా తిరుగుతూ, అన్ని పోలింగ్ ప్రతులు, ఫారములు, ఇతర ఎన్నికల సామాగ్రి ఆయా రూట్ల, పోలింగ్ కేంద్రాల వారిగా అందయో లేదో ఎన్నికల విధులు నిర్వహించబోయే అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సమయానికి భోజనం అందించాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలను తీసుకున్నామని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, డీఈవో భోజన్న, తహసిల్దార్ సుజాత, ఎంపీడీఓ రమాకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల విధులను అధికారులు ఉత్సాహంగా నిర్వహించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహంగా తమ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, కౌంటర్లవారీగా సిబ్బందిని, వారికి కేటాయించిన సామాగ్రి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినమని వివరించారు. త్వరగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ఎన్నికల అనంతరం, వారికి అందించిన సామాగ్రి అంతటిని తిరిగి అధికారులకు అప్పజెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్న కళ్యాణి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, డిఈఓ భోజన్న, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ ఎన్నికల వెబ్ కాస్టింగ్‌ను నిశితంగా పరిశీలించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరగనున్న పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో వెబ్ కాస్టింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని అన్నారు. తప్పనిసరిగా షిఫ్టులవారీగా పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏర్పాట్లను, రేపటి రోజున పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో లోపాలు తలెత్తితే వెంటనే ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులను సంప్రదించి, వెబ్ కాస్టింగ్ పునరుద్ధరణ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణలో డిపిఓ శ్రీనివాస్, ఈడిఎం నదీమ్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలనకు సిబ్బంది తెప్పపై ప్రయాణం

**పెంబి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

గ్రామపంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ సందర్భంగా నిర్మల్ జిల్లా జనరల్ ఆబ్జర్వర్ ఐయేష మస్రత్ ఖానం మంగళవారం పెంబి మండలంలోని యాపాలగూడ గ్రామపంచాయతీని సందర్శించారు. పోలింగ్ సిబ్బంది నదిని దాటి పోలీస్టేషన్లకు చేరుకునే ప్రాంతాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. యాపాలగూడలో పోలింగ్ బూత్‌కి చేరుకునే మార్గంలో వాగు ఉండడం వల్ల, స్థానికంగా తయారు చేసిన థర్మాకోల్ పడవను ఉపయోగించి సిబ్బందిని సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏర్పాట్లను ఆబ్జర్వర్ సమగ్రంగా పరిశీలించి, సిబ్బంది ప్రయాణం ఎటువంటి ప్రమాదం లేకుండా జరుగాలన్న దిశగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రేపే మొదటి విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, సిబ్బందికి రవాణా, భద్రత, కమ్యూనికేషన్ వంటి అన్ని ఏర్పాట్లు ఖచ్చితంగా సిద్ధంగా ఉండాలని ఆమె స్థానిక ఎన్నికల నిర్వాహకులకు ఆదేశించారు. నదిని దాటే ప్రాంతంలో తగినంత సిబ్బంది, లైఫ్ జాకెట్లు, సపోర్ట్ రోప్స్ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లేకుండా బూత్‌లకు చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆబ్జర్వర్ స్పష్టం చేశారు.










# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**వంద శాతం పోలింగ్ నమోదుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

వంద శాతం పోలింగ్ నమోదుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం ఇచ్చోడ, సిరికొండ మండల కేంద్రాల్లోని మొదటివిడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాల్లో సిబ్బందికి సూచనలు ఇస్తూ, అధికారులు సమన్వయంతో పనిచేసి పోలింగ్ వందశాతం జరిగేలా చూడాలన్నారు. బ్యాలెట్ బాక్స్, పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకోని ఏమైనా పొరపాట్లు ఉంటే మాస్టర్ ట్రైనర్, అధికారుల సహాయంతో సరిదిద్దుకోవాలని తెలిపారు. ఓటర్ల సహాయార్థం పోలింగ్ కేంద్రాల వద్ద సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శి, బూత్ స్థాయి అధికారులను నియమించడం వివరించారు. పోలింగ్ నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని, వివరాలను టి-పోల్ యాప్‌లో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ కి సీల్ వేసి ఏజెంట్లు సంతకాలు స్వీకరించాలని అన్నారు. స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులు మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి, పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీఎల్పీఓ ఫణీందర్, ఇచ్చోడ, సిరికొండ మండలాల తహసీల్దార్లు జాదవ్ రమేష్, తుకారాం ఎంపీడీవో నరేష్, రాయిస్ఉల్ల, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి

### మద్యం దుకాణాలు మూసివేత


## నేడు తొలి విడత పోలింగ్

ఆదిలాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికలు డిసెంబర్ 11వ తేదీ (గురువారం) ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నిన్న సాయంత్రం 5:00 గంటలలోపు ప్రచారం ముగించారు. ప్రచారం ముగిసిన తరువాత బహిరంగ సభలు, ర్యాలీలు, మైక్ అనౌన్స్‌మెంట్లు, మోటార్‌షోలు వంటి ఏ విధమైన కార్యక్రమాలకు కూడా కఠినంగా నిషేధం విధించబడింది. ఎన్నికల ప్రశాంతత దృష్ట్యా, సంబంధిత ఆరు మండలాల్లో 163 ప్రకారం నిషేధాజ్ఞలు నిన్న సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడడం నిషేధం. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం ముగిసిన వెంటనే, ఆరు మండలాల్లోని మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. డిసెంబర్ 11న పోలింగ్ అనంతరం, అదే రోజు మధ్యాహ్నం తర్వాత మండల కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగడంతో ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాత వాతావరణంలో జరుగేందుకు అన్ని శాఖలు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి



సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పౌరులందరూ ఓటు హక్కు వినియోగించాలని, తమ వెంట 18 ఫోటో గుర్తింపు పత్రాల్లో ఏదైన ఒకటి వెంటతీసుకెళ్లాలనీ తెలిపారు. జిల్లాలోని 21 సమస్యాత్మక ప్రాంతాల్లోనీ 46 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళినీ కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.















# నేడే తొలి విడత పోరు

**- పంచాయతీ ఎన్నికలకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు - నాలుగు మండలాల్లో మొత్తం 90 పంచాయతీలు - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగనుంది. ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రారంభం కానుండగా, అదే రోజు ఫలితాలు వెల్లడించి, విజేతలను ప్రకటించనున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రి పోలింగ్ బూత్‌లకు చేరవేయగా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ బుధవారం పరిశీలించారు.

**81 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు...**

తొలి విడత పంచాయతీ ఎన్నికలు మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో జరుగనున్నాయి. నియోజకవర్గంలోని హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనుండగా ఆయా మండలాల పరిధిలో మొత్తం 90 సర్పంచ్ స్థానాలు, 816 వార్డు సభ్యుల స్థానాలు ఉన్నాయి. వాటిలో హాజీపూర్ మండలంలో 12 గ్రామ పంచాయతీ (జీపీ)లు ఉండగా, లక్షెట్టిపేట మండలంలో 18 జీపీలు, దండేపల్లి మండలంలో 31 జీపీలు, జన్నారం మండలంలో 29 జీపీలు ఉన్నాయి. సర్పంచ్ స్థానాలకు సంబంధించి దండేపల్లి మండలంలోని 31 జీపీలకు గాను కొండాపూర్, కొత్త మామిడిపల్లి, పాత మామిడిపల్లి, ముత్యంపేట నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అలాగే మండలంలోని గూడెం, నెల్కి వెంకటాపూర్ పంచాయతీలు ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వు అయ్యాయి. ఆ గ్రామాల్లో ఎస్టీ ప్రజలు ఎవరూ లేకపోవడంతో సర్పంచ్ స్థానానికి నామినేషన్లు దాఖలు కాలేదు. అలాగే మండలంలోని వందురు గూడను విడగొట్టి కొత్త పంచాయతీగా మార్చడాన్ని నిరసిస్తూ ఆ గ్రామంలో ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. నామినేషన్లు దాఖలు కాకపోవడంతో వందురుగూడలో ఎన్నికలు జరిగే అవకాశమే లేదు. జన్నారం మండలంలోని 29 జీపీలకు గాను లింగయ్యపల్లి, లోతొర్రె పంచాయతీల్లో కేవలం ఒకేఒక్క నామినేషన్ దాఖలు కావడంతో ఆ రెండింటిని ఎన్నికల అధికారులు ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. తొలి విడతలో మొత్తం తొమ్మిది పంచాయతీల్లో ఎన్నికలు జరగకపోగా, మిగిలిన 81 జీపీల్లో సర్పంచ్ ఎన్నికలు జరుగనున్నాయి. నాలుగు మండలాల్లో సర్పంచ్ స్థానాలు 81కిగాను మొత్తం 258 మంది పోటీ పడుతున్నారు. అలాగే తొలి విడతలో 816 వార్డు సభ్యుల స్థానాలు ఉండగా, వాటిలో 306 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 514 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.

**అమలులో 163 బీఎన్ఎస్ఎస్ యాక్టు....**

ఎన్నికలు జరిగే నాలుగు మండలాల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ యాక్టు అమలులో ఉండనుంది. ఎన్నికల లెక్కింపు పూర్తికాగానే సాయంత్రం ఐదు గంటల నుంచి ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. ఆంక్షల సమయంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం, పోలింగ్ బూత్ నుంచి కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తదితర మారణాయుధాలతో సంచరించడం నిషేధం. లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, సభలు, సమావేశాలు నిర్వహించడం కూడా నిషేధించారు.







**అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న పోలింగ్ లో అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటింగ్ హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, దండేపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హాజీపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మొదటి విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఈ నెల 11వ తేదీన జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 వేల 600 మంది పోలింగ్ విధులు, 400 పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని, 24 వెబ్ కాస్టింగ్ లొకేషన్ల ద్వారా 200 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ ఉంటుందని, 20 మంది సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థుల ప్రచారం ముగిసిందని, ఈ నెల 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, గత ఎన్నికలలో 85.26 శాతం ఓటింగ్ నమోదు అయిందని, ఈసారి 90 శాతం నమోదు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత పోలింగ్‌లో భాగంగా వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ నిర్వహణను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నేడు తొలి విడత సమరం



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
జిల్లాలో జరిగే తొలి విడత పల్లె ఓట్లకు సర్వం సిద్ధం అయింది. పంచాయతీ సమరం ప్రారంభం నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో తొలి విడతలో ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొం డ, ఇచ్చోడ మండలాల్లో 116 పంచాయతీ సర్పంచ్‌లకు, 1, 390 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, మధ్యా హ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం ఓట్ల లెక్కింపు జరగనుంది. దీని కోసం జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ సింగ్ లు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేయగా, పోలీస్ సిబ్బందితో జిల్లా ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. తొలి విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 936 మంది పోలీ సులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ లో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ సరళి గురించి వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అటు మొదటి విడతలో భాగంగా 6 మండలాలలో ఎన్నికలు జరగనుండగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. 39 క్లస్టర్లు, 34 రూట్ల తో 166 గ్రామాలలో 225 పోలింగ్ లొకేషన్‌లలో ఎన్నిక లు జరుగుతున్నాయన్నారు. 938 మంది పోలీసు సిబ్బంది తో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**తరలివెళ్లిన సిబ్బంది..**

జిల్లాలోని 6 మండలాల్లో ఎన్నికలు జరిగే పంచాయతీలకు పోలింగ్ అధికారులు, సిబ్బం ది, పోలీసులు సామాగ్రితో బుధవారం తరలివెళ్లారు. సామాగ్రి పంపిణీ కేంద్రం నుంచి పోలీసు బందోబస్తు మధ్య ఆయా పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో సిబ్బందిని తరలించారు. జిల్లాలో మారుమూల ప్రాంతాలతో పాటు సమస్యాత్మక, అత్యంత సమస్యా త్మక పోలింగ్ కేంద్రాల్లో భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో 144సెక్షన్ అమ ల్లో ఉండనుంది. మరోపక్క జిల్లా ఎన్నికల అధికారులతో పాటు అబ్జార్వర్ల, పరిశీలకులు, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పర్యవేక్షనించనున్నారు. మరోపక్క ఆయా పోలింగ్ కేంద్రల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసు యం త్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తోం ది. ఇప్పటికే ఎన్నికల నియమావలి పై గ్రామస్తులకు అవగాహన కల్పించగా.. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకూడదని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

**తొలి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం...**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గురువారం జరగనున్న కుమ్రం భీం అసిఫాబా ద్ జిల్లాలో మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యు ల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రం సర్వం సిద్ధం చేసింది. మొదటి విడుదల వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాలలో ఎన్నికలు జరగనుండగా బుధవారం ఎన్నికల సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు అధికారులు తరలి వెళ్లారు. కుమ్రం భీం అసిఫాబాద్ జిల్లాలోని ఐదు మండలాలలో 107 గ్రామపంచాయతీ లు, 368 వార్డులలో ఎన్నికలు జరగ నుండగా 855 మంది పోటి పడుతున్నారు. 107 గ్రామ పంచాయతీలకు 107 మంది ఆర్ ఓలను కేటాయించగా, 1133 మంది పోలింగ్ అధికారుల ను నియమించారు. 1208 మంది ఇతర పోలింగ్ అధికారులను ఏర్పాటు చేశారు.

**నేడు తేలనున్న సర్పంచ్ అభ్యర్థుల భవితవ్యం...**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత ఎన్నికలు గురువారం జరగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల కు పోటీపడుతున్న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. గత వారం రోజులపాటు గిరి పల్లెలో ఎన్నికల సందడి హడావుడిగా ఉండింది. రాజకీయ పండుగ వాతావరణం పల్లెల్లో నెలకొంది. అభ్యర్థులు వారి వారి పరిధిలోని ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకున్నారు.

**పకడ్బందీగా ఎన్నికలు: కలెక్టర్, ఎస్పీ**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మొదటి విడత లో భాగంగా జిల్లాలోని ఐదు మండలాలలో జరుగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతియుత వాతావరణంలో ఓటింగ్ పూర్తి జరిగేలా భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ నితిక పంత్ తెలిపారు. బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. ఎన్నికలలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

**ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారుల పిలుపు..**

గ్రామపంచాయతీ మొదటి విడత పోలింగ్ కు అధికారులు సర్వం సిద్ధం చేసినట్టు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. నిర్మల్ జిల్లాలోని దస్తురాబాద్ కడెం పెంబి ఖానాపూర్ లక్ష్మణ చందా మామడ మండలాల పరిధిలో 136 సర్పంచులకు గాను 16 సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 120 గ్రామపంచాయతీలో 454 మంది పోటీ చేస్తున్నారు. వార్డు సభ్యు లు 1072 వార్డులకు 1370 వార్డులకు పోటీ చేయగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో గురువా రం ఎన్నికలు ఉంది ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహించి రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహించి గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికలకు కావాల్సిన అన్ని ఏర్పట్లను పూర్తి చేయడం జరిగిందని ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని శాంతి భద్రత వివా దం కలిగించిన ఓటర్లను ప్రలోభాల గురిచేసిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా మండలాలకు అధికారులు చేరుకున్నారు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ జానకి షర్మిల జిల్లా అధికారులు పరిశీలించి ఎన్నికల సిబ్బంది ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

**పకడ్బందీగా పంచాయతీ ఎన్నికలు: కుమార్ దీపక్..**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న పోలింగ్ లో అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటింగ్ హక్కు వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, దండేపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హాజీపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మొదటి విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఈ నెల 11వ తేదీన జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 వేల 600 మంది పోలింగ్ విధులు, 400 పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని, 24 వెబ్ కాస్టింగ్ లొకేషన్ల ద్వారా 200 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ ఉంటుందని, 20 మంది సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థుల ప్రచారం ముగిసిందని, ఈ నెల 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, గత ఎన్నికలలో 85.26 శాతం ఓటింగ్ నమోదు అయిందని, ఈసారి 90 శాతం నమోదు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించిన**

**రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు**

లక్షెట్టిపేట మండలంలో ఏర్పాటు చేసిన పంచా యతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను బుధ వారం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మనోహర్ పరిశీలించారు. లక్షెట్టిపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పంచాయితీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించి వివరాలు సేకరించి అవసరమైన సూచనలను అధికారులకు అందజేశారు. ఆయన వెంట లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీవో సరోజ, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు ఉన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లోని ఎన్నికల పోలింగ్ సెంటర్లను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్ర య్య, ఆర్డిఓ శ్రీనివాస్ రావు, మంచిర్యాల ఏసిపి ప్రకాష్ లు పరిశీలించారు.

**ఎన్నికలకు పోలీసు బందోబస్తు: ఎస్పీ జానకి**

నిర్మల్ జిల్లాలో గురువారం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ పోలీ స్ శాఖ తరపున పోలీసు బంధుబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో విధులు నిర్వహించి పోలీ స్ సిబ్బంది ఎన్నికల నియమాలను పాటి స్తూ ఎన్నికలు ప్రశాంతంగా పకడ్బందీగా అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓట్లు వేసుకునేలా పోలీసులు సహకరించాలని పోలింగ్ కేం ద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుంద ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఫలితాల అనంతరం గ్రామాల్లో ఎటువంటి గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పా టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అవినాష్ కుమార్ ఉపేందర్రెడ్డి పోలీసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

- మరోకరికి తీవ్ర గాయాలు
- కారు అదుపు తప్పి బోల్తా పడడంతో దుర్ఘటన
- ఆదిలాబాద్ జిల్లా తర్నం వద్ద ఘటన
- ఆదిలాబాద్ పట్టణంలో విషాదఛాయలు



ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లాలోని ముగ్గురు కార్మికుల కుటుంబంలో ఆ రాత్రి కాలరాత్రిగా మిగిలిపోయింది. జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదిలాబాద్ పట్టణంలోని జై జవాన్ నగర్‌కు చెందిన గౌస్ మొయినుద్దీన్, షేక్ మొహిన్, కీర్తి సాగర్, యోగేష్ లు భవన నిర్మాణ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మహారాష్ట్రలోని వణి పట్టణంలో జరుగుతున్న పనులను ముగించుకుని సాయం త్రం కారులో ఆదిలాబాద్‌కు బయలుదేరా రు. ఈ క్రమంలో గత అర్ధరాత్రి దాటక ఉమ్మడి జైనథ్ మండలంలోని తర్నం గ్రామం వద్ద జాతీయ రహదారిపై మూలమలుపు వద్ద అతివేగంతో వస్తున్న కారు అదు పుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో గౌస్ మొయినుద్దీన్, షేక్ మొహి న్, కీర్తి సాగర్ అక్కడికక్కడే మృతి చెందగా, యోగేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడ్డ వ్యక్తిని రిమ్స్ కు తరలించారు. ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. మృతులంతా ఒకే కాలనీకి చెందినవారు కావడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద విష యం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పాయ ల్ శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు జైనథ్ ఎస్ఐ గౌతం పవర్ తెలిపారు.







# తమన్నాకు తలనొప్పిగా మారిన ఏఐ



సినిమా అనేది రంగుల ప్రపంచం.. ఇందులో నిలదొక్కుకునేందుకు తారలు నిరంతరం శ్రమిస్తూనే ఉంటారు. అయితే అందరూ అనుకున్నస్థాయికి చేరుకోలేరు. అదృష్టం తోడైనవారే తమ కలలను సాకారం చేసుకుంటారు. భాషాభేదం లేకుండా తారలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. అందుకు తగిన గుర్తింపు వస్తే ఆనందిస్తారు. అయితే ఇప్పుడు ప్రముఖ స్టార్స్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) అనే ఆధునిక టెక్నాలజీ. సాంకేతిక పరిజ్ఞానం నానాటికీ అభివృద్ధి చెందుతున్న విషయం తెలిసిందే. దీనివల్ల ఓపక్క ప్రయోజనాలు చేకూరుతుంటే మరికొందరు ఈ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్ల ఫోటోలను ఇష్టారీతిన ఎడిట్ చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి అశ్లీల ఫోటోలు చిత్రీకరిస్తున్నారు. ఇలా తప్పుగా చిత్రీకరించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రష్మిక మందన్నా, కీర్తి సురేశ్ డిమాండ్ చేస్తున్నారు. తాజాగా తమన్నా ఫోటోలను ఏఐ టెక్నాలజీతో బికినీ దుస్తుల్లో చిత్రీకరించి వైరల్ చేశారు. ఆ ఫోటోలు నెట్టింట వైరలవుతున్నాయి. ఇదిలాగే కొనసాగితే హీరోయిన్లకు తలనొప్పి తప్పేలా లేదు!



# ఈ నెల 12న అఖండ 2

నందమూరి బాలకృష్ణ 'అఖండ 2: తాండవం' చిత్ర విడుదలకు చిక్కులన్నీ తొలగాయి. 14రీల్స్ ప్లస్, ఈరోస్ సంస్థల మధ్య ఉన్న ఆర్థిక సమస్యలు పరిష్కారమవడంతో ఈ చిత్ర విడుదలకు మార్గం సుగమం అయింది. దీంతో ఈ సినిమాని ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు చిత్ర బృందం మంగళవారం రాత్రి ప్రకటించింది. 11న ప్రీమియర్ ప్రదర్శనలతోనే ఈ చిత్ర సందడి మొదలు కానుంది. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను సామాజిక మాధ]్యమాల్లో పంచుకుంది. విజయవంతమైన 'అఖండ' సినిమాకి కొనసాగింపుగా బోయపాటి శ్రీను తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రమిది. రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మించారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఆది పినిశెట్టి ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా ఈనెల 5నే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ.. ఈరోస్ సంస్థతో ఉన్న ఆర్థిక వివాదాలతో ఆఖరి నిమిషంలో వాయిదా పడిన విషయం తెలిసిందే. వారంలోపే చిక్కులన్నీ తొలగిపోయి మళ్లీ సినిమా విడుదల కానుండటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ లేవు

సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అన్నారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు'. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించిన ఈ సినిమా డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయి" అని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. "నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీకి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది" అని వెల్లడించారు.



# ఈ స్థానం 20ఏళ్ల త్యాగం..

తెలుగు, హిందీతో పాటు హాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్టులు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి ప్రియాంక చోప్రా (Priyanka Chopra). ఈ స్థానానికి రావడానికి తాను ఎంతో కష్టపడినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. కెరీర్ తొలినాళ్లలో ఎన్నో త్యాగాలు చేసినట్లు చెప్పారు. "నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో తెలియలేదు. వచ్చిన ప్రతి ప్రాజెక్ట్‌ను అంగీకరించాను. అసలు అవకాశాలు రావడమే అదృష్టమని భావించాను. దీంతో ఎలాంటి పాత్ర అయినా ఓకే చెప్పేదాన్ని. 20ఏళ్ల వయసులో ఖాళీ లేకుండా ప్రాజెక్టులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా. ఇప్పుడు నా త్యాగానికి అవతలి వైపు చూస్తున్నట్లు ఉంది. నేనెంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు. నా పుట్టినరోజులు మిస్ అయ్యాను. ఆఖరికి నా తండ్రి ఆసుపత్రిలో ఉంటే ఆయన చివరి రోజులలో కూడా నేను చూసుకోలేకపోయాను. పండుగలు సెలబ్రేట్ చేసుకోలేదు. నా కుటుంబంతో గడిపిన సందర్భాలూ చాలా తక్కువ. ఆ సమయంలో అంత కష్టపడ్డాను కాబట్టి ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. 20 ఏళ్లు త్యాగం చేసి నేడు ఇలా ఉన్నాను" అని ప్రియాంక చెప్పారు. ఇప్పుడు తనకు నచ్చిన స్క్రిప్ట్‌లకు మాత్రమే ఓకే చెబుతున్నట్లు తెలిపారు. ప్రియాంక చివరిసారి హెడ్స్ ఆఫ్ స్టేట్ లో కనిపించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఇది విడుదలైంది. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'వారణాసి'లో నటిస్తున్నారు. ఇందులో ఆమె మందాకినిగా కనిపించనున్నారు. ఈ చిత్రం కోసం తెలుగు నేర్చుకుంటున్నట్లు ఇటీవల చెప్పారు. ఈ సినిమాలో తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పనున్నట్లు వెల్లడించారు.



# వారణాసి ఆ గ్లోబల్ ప్రచారంపై క్లారిటీ!

ప్రస్తుతం తెలుగు సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ లెవెల్ చిత్రమే "వారణాసి". సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో చేస్తున్న ఈ సినిమా ఇండియన్ సినిమా దగ్గర రికార్డు బడ్జెట్ తో తెరకెక్కిస్తుండగా దర్శకుడు ఈ సినిమాని గ్లోబల్ ఆడియెన్స్ కి మరింత చేరువ అయ్యేలా జక్కన్న ప్రతీ ప్రయత్నం చేస్తున్నారు. ఇలా లేటెస్ట్ గా వారణాసి గ్లింప్స్ ని లాస్ వేగాస్ కి చెందిన ఫేమస్ స్పియర్ బాల్ పై ప్రదర్శితం చేయడం జరిగింది అంటూ వైరల్ గా మారింది. సోషల్ మీడియాలో ఈ దృశ్యాలు వైరల్ గా మారుతుండగా అభిమానులు సహా చాలా మంది అది నిజమే అనుకున్నారు. కానీ అసలు ఇది నిజం కాదు అని తెలుస్తుంది. ఇవన్నీ కేవలం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో క్రియేట్ చేసిన ఫోటోలు అట. వారు అక్కడ ప్రచారం చేయలేదని చెప్పాలి. కానీ అక్కడ ప్రమోట్ చేసేందుకు ఛాన్స్ లేదా అంటే ఉందని కూడా చెప్పొచ్చు. ఆ ఎల్ ఈ డి పై ప్రమోషన్స్ కి కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుంది సో అందుకు పాజిబులిటీ ఉంది కానీ అది ఫ్యూచర్ లో ఏమన్నా సెట్ అవుతుందేమో చూడాలి.



## రెచ్చగొట్టే పోస్టులు పెడితే

# కఠిన చర్యలు తప్పవు

**కోటపల్లి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

కోటపల్లి మండలం రాజకీయ నాయకుల పై దూషణలు మతాలు, కులాలను కించపరిచే వ్యాఖ్యలు అబద్ధపు పుకార్లు రెచ్చగొట్టే పోస్టులు సోషల్ మీడియాలో పెట్టినట్లయితే కఠిన చర్యలు తప్పవు అని కోటపల్లి ఎస్సై రాజేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా పోస్టులు పెడితే జైలుశిక్ష కూడా ఎదుర్కోవలసి ఉంటుందని ఎస్సై రాజేందర్ స్పష్టం చేశారు. 24ఐ7 సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా రాజకీయ దూషణలు మత ఘర్షణలకు దారి తీసే పోస్టులు లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే కంటెంట్ పై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. పోస్ట్ పెట్టేముందు ఒకసారి ఆలోచించండి ఫార్వర్డ్ చేసే ముందు నిజానిజాలు తెలుసుకుని ఫార్వర్డ్ చేయాలని అన్నారు.

# ఏజెన్సీలో వారి ఓట్లే కీలకం

**ఇచ్చోడ, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

తొలి విడత పోరుకు సన్నద్ధం ఏజెన్సీ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో ఐదుగురు అభ్యర్థులు ఉన్నారు. మూడు దఫలుగా ఒకే కుటుంబం నుండి అక్క చెల్లెలు సర్పంచ్‌గా గెలుస్తూ వచ్చారు. ఈసారి మేజర్ గ్రామ పంచాయతీలోనీ ఓటర్లు కొత్త అభ్యర్థులపై మొగ్గు చూపిస్తున్నారు. గ్రామంలో 9172ఓటర్లు, 16వార్డ్‌లు అందులో 8ఎస్టీ వార్డులు, మహిళ నాలుగు, ఎస్టీ జనారల్ నాలుగు, జనరల్ మహిళా నాలుగు, జనారల్ నాలుగు వార్డ్‌లు ఉన్నారు. మండల కేంద్రంలో అత్యధికంగా మైనారిటీ ఓట్లు ఉండగా గెలిచే అభ్యర్థులకు వారి ఓట్లు కీలకంగా మారనున్నాయి. సర్పంచ్ అభ్యర్థులపై ప్రభావం చూపించనున్నాయి అని ప్రజలు అంటున్నారు. ఇచ్చోడ ఏజెన్సీ కావడంతో చిరు వ్యాపారం చేసే వారు ఏ అభ్యర్థులకు సపోర్ట్‌గా నిలుస్తారో వారికే విజయవకాశాలు ఉంటాయని అంటున్నారు. గతంలో సర్పంచ్‌గా ఉన్నా కుటుంబం వైపే ఓటర్ల చూపు ఉందని పలువురు అంటున్నారు. అభ్యర్థులు క్షేత్రస్థాయిలో గల్లీలోని చిరు నాయకులను పిలుస్తూ.. ఫోన్ల ద్వారా సంప్రదింపులు జరుపుతున్నారు. ఎవరి భవితవ్యం ఏంటో మరో కొన్ని గంటలకు ఫలితం తెలనుంది.

# షార్ట్ సర్క్యూట్‌తో కిరాణా షాపు దగ్ధం

**మామడ, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అనంతపేట గ్రామానికి చెందిన కొలిప్యాక శ్రీనివాస్ కిరాణా షాపు బుధవారం షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి. షాపును మూసి ఇంటికి భోజనం చేయడానికి వెళ్లానని, అంతలోనే కిరాణా షాప్ నుంచి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి, విద్యుత్ వైరును కట్ చేసి లోపలికి వెళ్లి మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో రూ.60 వేల విలువ గల కిరాణా సరుకులు, ఇతర వస్తువులు కాలిపోయినట్లు శ్రీనివాస్ వాపోయాడు. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.



# పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి



## కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ పర్యవేక్షించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో సరిపడా కుర్చీలు, టేబుల్లు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని, మరోసారి బ్యాలెట్ పేపర్లను సరి చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద వరుస క్రమంలో వచ్చేలా క్యూ లైన్లు పాటించాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు తప్ప ఇతర వ్యక్తులు ఉండకూడదని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ప్రజలు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సమయానికి టీ, అల్పాహారం, భోజనం అందించే విధంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అంతకుముందు కెరమెరి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది తరలింపు పై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక జరిగే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు.

# ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్ కుటుంబానికి రూ.1,75,000 ఆర్థిక సహాయం

**కాసిపేట, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సోమగూడెం (కే) గ్రామానికి చెందిన అక్షర ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్ శివ కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబానికి మంచిర్యాల జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం ట్రస్మా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ మేరకు బుధవారం వారి ఇంటికి వెళ్లి శివ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్మా జిల్లా నాయకులు సేకరించిన రూ. 1,75,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. రూ. 1,50,000 ఆయన కుమార్తె పేరు మీద ఎల్ఐసీ ఫిక్స్ డ్ బాండ్, రూ. 25,000 నగదును అందించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు



దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ.. అక్షర స్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ ఆకస్మిక మరణం జిల్లాలో విద్యావేత్తల వర్గాలను తీవ్ర విషాదంలోకి నెట్టేసిందన్నారు. వారి పిల్లల విద్య విషయంలో వారు ఎక్కడ చదువుకున్నా, జిల్లా ట్రస్మా పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పిల్లలకి భవిష్యత్ లో ఎలాంటి కష్టమొచ్చిన ట్రస్మా అండగా నిలబడతుందని, ఆ కుటుంబానికి పూర్తి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ సతిమణి భావోద్వేగానికి లోనై ట్రస్మా నాయకులందరికీ తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఉదారి చంద్ర మోహన్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణు వర్ధన్ రావు, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు కొమ్ము దుర్గా ప్రసాద్, మందమర్రి మండల అధ్యక్షులు పెద్దపల్లి ఉప్పలయ్య, కాసిపేట మండల అధ్యక్షులు ఎస్. చంద్రశేఖర్, నాయకులు ఉస్మాన్ పాషా, వై కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరిట మోసం

# మహిళ అరెస్టు

**రిమాండ్‌కు తరలింపు**

**మరో ప్రధాన నిందితుడు మధుకిరణ్ పరారీ**

**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

అనంత ఈ-సొల్యూషన్‌లో ఉద్యోగాలంటూ నిరుద్యోగులను మోసం చేసిన కేసులో ఆదిలాబాద్ టూటౌన్ పోలీసులు మరో నిందితురాలు మంజులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దాదాపు 50 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి వారి నుంచి రూ. 50లక్షలకు పైగా నిందితులు వసూలు చేశారు. ఆదిలాబాద్ పట్టణం తిలక్‌నగర్‌కు చెందిన బాధితుడు మెస్రం ఉమేష్ జులైలో పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పట్లోనే బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోవ విఠల్‌ను నిందితునిగా పోలీసులు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ ఇన్స్పెక్టర్ కే.నాగరాజు తెలిపారు. తాజాగా మరో నిందితురాలు మంజుల (జనగాం జిల్లా)ను బుధవారం అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో మరో ప్రధాన నిందితుడు మధుకిరణ్ పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు ఎవరూ ఇలా ఉద్యోగాల వంకతో డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన సూచించారు. ఉద్యోగాల వంకతో మోస పోయిన వారుంటే ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఫోక్సో కేసులో

# నిందితుడికి జైలు

**రూ. 12 వేలు తోపాటు జరిమానా విధించినట్లు తెలిపారు. బాధితురాలికి రూ.4 లక్షలు పరిహారం**

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

13 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో మంచిర్యాల జిల్లా ఫస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష తోపాటు రూ. 12 వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించినట్లు నస్పూర్ ఎస్సై యు. ఉపేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కొమ్మెర గ్రామానికి చెందిన బొరేం. సాయి 2021 సంవత్సరంలో సిసిసి నస్పూర్‌కు చెందిన ఓ మైనర్ బాలికను బలవంతంగా బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలి కుటుంబీకురాలు నస్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో నిందితుడి పై అప్పట్లో కేసు నమోదు అయ్యింది. నిందితుడి పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. పోలీసులు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో కోర్టు నిందితునికి 20 ఏళ్ల జైలు, రూ. 12 వేలు తోపాటు జరిమానా విధించినట్లు తెలిపారు. బాధితురాలికి రూ.4 లక్షలు పరిహారం అందించాలని డిఎల్ఎస్ఎ ను జడ్జి ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలకు

# తరలిన సిబ్బంది

**వాంకిడి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలంలో గురువారం నిర్వహించే మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిబ్బంది తమకు విధులు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలుతున్నారు. మండలంలోని 28 పంచాయతీలకు గాను 25 పంచాయతీల్లో ఎన్నికలు జరుగనున్నాయని ఎంపీడీఓ జోత్స్న అన్నారు. ఇందులో మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా మండలంలోని తేజాపూర్ పంచాయతీ ఎస్టీ రిజర్వేషన్ రావడంతో అక్కడ ఎస్టీ అభ్యర్థులు లేక సర్పంచుకు ఎన్నికలు జరుగడంలేదు. కేవలం నాలుగు వార్డు సభ్యులకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో మండలంలో 25 పంచాయతీల్లో 209 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు . మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాంలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 28,595 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. మండల కేంద్రంనుంచి ఆయా గ్రామపంచాయతీలకు ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బందికి వాహనాలు సమకూర్చారు. ఎన్నిక ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సిర్పూర్(యు) మండలంలో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరగ నున్నాయి. మండలంలో మొత్తం 15 గ్రామ పంచా యితీలు సర్పంచ్ పదవీ కోసం 51 మంది బరిలో ఉన్నారు.

# పోలింగ్‌కు అధికార యంత్రాంగం సన్నద్ధం

- ఎన్నికల విధుల్లో 2,341 మంది సిబ్బంది
- 7 గంటల నుంచి ఒంటి గంట వరకు పోలింగ్
- 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. జిల్లాలో మొదటి విడతగా గురువారం జరిగే పంచాయతీ పోరుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లాలో తొలి విడత 114 గ్రామ పంచాయతీ సర్పంచులు, 944 వార్డులు ఉండగా ఇందులో ఇప్పటికే 7 గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల స్థానాలు, 576 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీనిలో ఒక్క సర్పంచ్ స్థానానికి, 41 వార్డు స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. దీంతో 106 సర్పంచ్, 327 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో తొలి విడతగా పంచాయతీ ఎన్నికల్లో 99,844 మంది గ్రామీణ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికల్లో పారదర్శకత కోసం వీడియో కవరేజ్ ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్‌లు ప్రత్యేక బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు. గురువారం ఉదయం నుంచి ఎన్నికలు జరగనుండడంతో పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించేందుకు తమ తమ ప్రయత్నాల్లో మునిగారు. జిల్లాలోని ఆసిఫాబాద్ డివిజన్‌లో గల ఐదు మండలాల్లో మొదటి విడతగా గురువారం ఎన్నికలు జరిగే 106 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, 327 వార్డులకు పోలింగ్ నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసిన అధికారులు సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పర్యవేక్షణ యంత్రాంగాన్ని సంసిద్ధం చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం మొదటి విడత ఎన్నికల కోసం 2,341 మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నారు. వీరిలో 1133 మంది పోలింగ్ అధికారులు, 1208 మంది సహాయ పోలింగ్ అధికారులను నియమించారు. జిల్లాలో తొలి విడతగా పంచాయతీ ఎన్నికల్లో 99,844 మంది గ్రామీణ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే ఐదు మండలాలో ఆర్టీసీ బస్సులు, ప్రత్యేక వాహనాలను అధికారులు సిద్ధం చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికల్లో పారదర్శకత కోసం వీడియో కవరేజ్ ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్యాత్మక, అతిసమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఆ తరువాత అధికారులు ఫలితాలను వెల్లడించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటు వేసే సమయం తక్కువగా ఉండడంతో అభ్యర్థులు ప్రతి ఓటును కీలకంగా భావించి గ్రామాల్లో తమదైన శైలిలో ప్రచారం చేపడుతున్నారు.

**106 పంచాయతీలు..**

జిల్లాలో తొలి విడతగా ఎన్నికలు 114 గ్రామ పంచాయతీ సర్పంచులు, 944 వార్డులు ఉండగా ఇందులో ఇప్పటికే 7 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలు,576 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మరో 41 వార్డు స్థానాలకు,ఒక్క సర్పంచ్ స్థానానికి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. దీంతో 106 సర్పంచ్, 327 వార్డు స్థానాల్లో బరిలో ఉన్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని లింగాపూర్‌లో 2 సర్పంచ్,67 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి,అలాగే వాంకిడి మండలంలో ఒక్క సర్పంచ్ స్థానానికి నామినేషన్ ధాఖలు కాలేదు. 3 సర్పంచ్,112 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.కెరమెరి మండలంలో 2 సర్పంచ్,132 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.జైనూర్ మండలంలో 167,సిర్పూర్-యూలో 98 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.దీంతో 106గ్రామ పంచాయతీ పదవులకు 400 మంది అభ్యర్థులు, 327 వార్డులకు 743 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**పంచాయతీ ఎన్నికల్లో నోటా..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలకే పరిమితమైన 'నోటా'ను గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రవేశ పెట్టారు. దీంతో బ్యాలెట్ పత్రాలపై అభ్యర్థుల గుర్తుల జాబితాలో చివరణ 'నోటా'ను చేర్చారు. గ్రామ పంచాయతీలో తమకు నచ్చని అభ్యర్థులు ఉన్నట్లయితే ఓటర్లు నోటాపై ఓటు వేసేందుకు వెసులుబాటును కల్పించింది. బరిలో ఉన్న అభ్యర్థులు 'నోటా' గుర్తును బ్యాలెట్ పత్రాల్లో ఉంచడంతో ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాల్లో ఎన్నికల సిబ్బంది, సామాగ్రిని పోలింగ్ బూతులకు తరలించేందుకు 20 ఆర్టీసీ బస్సులతో పాటు 60 కి పైగా ఇతర ప్రైవేటు వాహనాలను ఏర్పాటు చేశారు. ఈ వాహనాల ద్వారా ఎన్నికలు జరిగే జైనూర్,లింగాపూర్, సిర్పూర్(యు,) కెరమెరి,వాంకిడి మండలాల్లోని ఆయా పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని తరలించారు.



## పులి సంచారం భయాందోళనలో జనం..

**మందమర్రి, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** మందమర్రి మండలంలో మామిడి గట్టు నుండి వెంకటాపూర్ అడవి ప్రాంతంలో పులి సంచరించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. గుడిపల్లి వెంకటాపూర్ ప్రజలకు ఫారెస్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ పనులకు రాత్రి ప్రయాణాలు, ఇతర పనులకు గుంపుగా వెళ్లాలని వారికి తెలియజేశారు, చుట్టు ప్రక్కల ప్రజలు కూడా ఈ మార్గాల నుంచి ప్రయాణాలు సాగించే ప్రజలు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

## యువకుడిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మద్యం మత్తులో అకారణంగా హంగామా సృష్టించిన ఎల్టి సన్నిరెడ్డి అనే యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన సన్నిరెడ్డి, బయట గొడవ పెట్టుకొని పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి రాత్రి వచ్చాడు. అక్కడ మద్యం మత్తులో న్యూసెన్స్ చేయడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

# విధులు సక్రమంగా నిర్వర్తించాలి

## మంచిర్యాల జిల్లా వైద్యాధికారి అనిత

**తాండూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** వైద్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్ అనిత అన్నారు. తాం దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలపైన వైద్యాధికారి, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా సమయపాలన పాటిం చడం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం, పోలింగ్ స్టేషన్లలో వైద్య సిబ్బందిని అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో నియమించిన వైద్య సిబ్బంది ఉదయం 6 గంటలకి రిపోర్టు చేయాలని పోలింగ్ అయిన తర్వాత కౌంటింగ్ సమయమైన తర్వాత వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. యూనిఫామ్ లో ఉండాలని మొబైల్ ఫోన్లను తీసుకువెళ్లరాదని, స్థానిక




ప్రజాప్రతినిధులతో దూరంగా ఉండాలని ఎన్నికల కోడ్ ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా 108 సిబ్బంది, ఆర్‌బీఎస్కే సిబ్బంది వైద్యుల వివరాలను అత్యవసరంగా వాడుకోవాలని తెలియజేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు గర్భవతుల నమోదు, టీకాలు, అసంక్రమణ వ్యాధులు, కీటక జనిత వ్యాధుల నివారణ పైన దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్, మందుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ, వైద్య సిబ్బంది, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, డీపీవో ప్రశాంతి, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేలిన ఆర్టీసీ బస్సు టైరు.. తప్పిన పెను ప్రమాదం

**ఆదిలాబాద్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. ఆదిలాబాద్ నుంచి భీంపూర్ మండలం కరంజి గ్రామానికి బయలుదేరిన ఆర్టీసీ బస్సు.. జందాపూర్ గ్రామ శివారులోని మూల మలుపు వద్ద రాగానే టైర్ పేలింది. పెద్ద శబ్దంతో బస్సు రహదారి పక్కకు ఒరిగింది. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులందరిని కిందకు దించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 40 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.





## సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట నిఘా

**జైనూర్, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ నితికా పంత్ పోలీసులను ఆదేశించారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఎస్పీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులలో పాల్గొన్న పోలీసు అధికారులతో మాట్లాడారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేల కట్టు దిట్టంగా పోలీసు బందో బస్ ఏర్పాటు చేయాల ని సూచించారు. కార్యక్రమంలో సీఐ రమేశ్, ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు. సిర్పూర్(యు) మండల కేంద్రంలోని జిలా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ నితికా పంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తుతోపాటు భద్రతా చర్యలను ఎస్పీ నితికా పంత్ పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న ఆర్ఐ విద్యాసాగర్, ఎస్సై రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం ప్రలోభాలకు లేదా బెందిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల చుట్టపక్కల నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా సిబ్బంది పర్యవేక్షించాలని ఎస్పీ సూచించారు.

## గడియారం బ్యాటరీ తొలగించిన వైద్యులు

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల పట్టణానికి చెందిన రెండేళ్ల బాలుడు షమీర్ అనుకోకుండా గడియారం బ్యాటరీని మింగేశాడు. తల్లిదండ్రులు వెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలిం చగా, వైద్యులు ఎండోస్కోపీ ద్వారా అతని కడుపులోంచి బ్యాటరీని విజయవంతంగా తొలగించారు. కడుపులో బ్యాటరీ ఉండటం వల్ల యాసిడ్ విడుదలై తీవ్ర సమస్యలు తలెత్తుతాయని వైద్యులు తెలిపారు.



# పంచాయతీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన బందోబస్తు

**మంచిర్యాల, డిసెంబర్ 10 (ప్రభాత సమాచారం)** మొదటి విడత పంచాయతీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మంచిర్యాల జోన్ పరిధిలో దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో 81 గ్రామ పంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయన్నారు. పోలీంగ్, ఎన్నికల ఫలితాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మొదటి విడత ఎన్నికల సందర్భంగా కమిషనరేట్ వ్యాప్తంగా ఇద్దరు డీసీపీలు, ఆరుగురు ఏసీపీలు, 30 మంది సీఐలు, 95 మంది ఎస్సైలు, 270 మంది ఏస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, 520 మంది కానిస్టేబుల్స్, 240 మంది హోంగార్డులు, 170 ఆర్మ్డ్ సిబ్బంది, 72 క్యూఆర్‌టీ టీములు, మిగతా సిబ్బంది 200 కాగా 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అన్ని భద్రత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్టైకింగ్, స్పెషల్ స్టైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉన్నాయని, పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ , ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకు పాల్పడడం నిబందనలకు విరుద్ధమన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌరులు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని సూచించారు.